

బ్రాహ్మణత్వాన్ని, సాధుత్వాన్ని
మీలో మేల్కొల్పండి

Book Name	:	Apne Brahman Evam Sant Ko Jinda Keejiye
Language	:	Telugu
Book Code	:	TL0317
Author by	:	Yugrishi, Vedamurti, Taponishtha Pandit Sriram Sharma Acharya
Translation by	:	K. Aravindamma
Edition & Copies	:	First : 5,000
Month & Year	:	March, 2012
Price	:	Rs. 04.00

Publishers	:	Shri Vedamata Gayatri Trust - Hyderabad Gayatri Chetna Kendra H.No. 5-283, Near Aswini House, Bharat Nagar Bus Stop, H.P. Road, Moosapet, Hyderabad - 500 018 E-mail : gckhyderabad@gmail.com Ph : 040-23700722, 99491 11175, Fax : 040-23703430
Zonal Office	:	Gayatri Chetna Kendra - Ernakulam Ph : 90201 76111, 93886 39372 E-mail : gckcochin@gmail.com
Kerala Centres	:	Gayatri Chetna Kendra - Thiruvananthapuram E-mail : gcktrivendrum@gmail.com Fax: 0471-2467938 Ph : 93876 20863, 94464 71058
Head Office	:	Gayatri Teerth, Shantikunj, Haridwar, Uttarakhand - 249 411 Ph : 01334-260602, 260403, Fax : 01334-260866 E-mail : south@awgp.org Website : www.awgp.org www.dsvv.org

బ్రాహ్మణత్వాన్ని, సాధుత్వాన్ని మీలో మేల్కొల్పండి

✪

(పరమ పూజ్య గురుదేవులు
పండిత శ్రీరామశర్మ ఆచార్యగారి ప్రసంగం
"**అమృతవాణి**" నుండి)

అనువాదం
కె. అరవిందమ్మ

బ్రాహ్మణత్వం, సాధుత్వం మీలో జీవింపబడాలి

సోదరులారా! అమ్మలారా!

మీలో చాలా మంది నేను ఎందుకు వ్యాఖ్యానం చెప్పడంలేదు అని ఆలోచిస్తుండవచ్చు. చాల కారణాలవల్ల నేను అలా చేయలేదు. నేను నా జీవితం అంతా ప్రయోగాలతోనే గడిపాను, నేను చేసిన ప్రయోగాలేమిటి?

మొదట బ్రాహ్మడుని కావాలని ప్రయోగం చేశాను, బ్రాహ్మణత్వంలో ఏమేమి చమత్కారాలున్నాయో తెలుసు కోవాలనుకున్నాను. నేను నా జీవితంలో బ్రాహ్మణత్వాన్ని ధారణచేసి సఫలత, చమత్కారాలను పొందాను. బ్రాహ్మణ జీవితమని దేనినంటారు? పొదుపుగా జీవించడమే బ్రాహ్మణత్వము. అతి తక్కువ ఖర్చుతో జీవనం గడుపు కుంటూ ఎక్కువగా తమ ధనాన్నీ, ప్రతిభను, శ్రమనూ సమాజం కొరకు వినియోగించే వారే బ్రాహ్మణులు. వీరు

తమ జీవిత లక్ష్యాన్నీ, సమాజ లక్ష్యాన్నీ కూడా నెరవేరుస్తారు. ఉన్నదంతా తనకొరకే ఖర్చు చేసుకుంటూ ఏమీ మిగల్చని వారు సమాజానికి ఏమి ఇవ్వగలుగుతారు?

ఆధ్యాత్మవాది కావాలనుకొనేవాడు పొదుపరి కావాలి. బ్రాహ్మణుడు కావాలి. మేము ఈ విషయంలో ప్రయోగాలు చేసి లాభాన్ని పొందాము. మేము ఆహార విషయంలోనూ, ఇతర ఖర్చులలోనూ బ్రాహ్మణునిగానే ఉన్నాను. నాకు పెద్దల నుండి వచ్చిన పొలాన్ని గాయత్రీ తపో భూమికి విరాళంగా ఇచ్చాను. నా భార్యకు పీష్వా బ్రాహ్మణుల ఉదాహరణను చెప్తూ రామ్ టాంక్ తన గురుపత్ని ఆదేశం మేరకు తన ఆస్తినంతా ఇచ్చేశారు అని చెప్పాను. నా భార్యకూడా తన ఆభరణాలన్నింటినీ గాయత్రీ తపోభూమి కొరకు సమర్పించింది. డబ్బు విషయంగా చూస్తే మేము వట్టి చేతులతో మిగిలి పోయాము. కానీ మాకు శక్తి చాలా లభించింది.

మిత్రులారా! ధనంలోనూ, బలంలోనూ ఏ విధమైన శక్తీ ఉండదు. బ్రాహ్మణత్వానికి గల శక్తి గొప్పది. దానిని మీకు నిరూపిస్తాను. నేను ఇదివరకు బ్రాహ్మణుడను, ఇప్పుడు కూడా బ్రాహ్మణుడనే. మీరు చూస్తున్నదంతా బ్రాహ్మణత్వము యొక్క చమత్కారమే. ఇప్పుడు ప్రపంచమంతటా వ్యాపారమనే బంధుత్వమే ఉన్నది. అన్ని క్షేత్రాలలో వ్యాపారమే వ్యాపించి ఉంది. బ్రాహ్మణులు ఎక్కడా లేరు. కాని నేను బ్రాహ్మణుడననే గర్వం నాకుంది. సంతోషం కూడా ఉంది. ఎవరైనా బ్రాహ్మణుడు కావాలని కోరుకుంటే ఖర్చులు తగ్గించుకొని నీతివంతుడైతే నాకు చాలా ప్రసన్నత కలుగుతుంది. మానవుడు పేదవాడు అవుతాడు అని కూడా నేను బ్రాహ్మణత్వ ప్రయోగం చేసినపుడు గ్రహించాను.

రెండవ ప్రయోగం సాధువుని గురించి చేశాను. సాధువంటే తపస్వి. మేము మాలోని దోషాలన్నిటినీ

తీసివేశాము. ఇది రెండవ అడుగు. ముళ్ళమీద నడిచేవాడూ, చల్లని నీళ్ళతో స్నానం చేసేవాడూ తపస్వి కాడు. **తనను తాను ఎవరైతే తపింపచేస్తారోఅతనే నిజమైన తపస్వి, సాధువు.** మేము మమ్మల్ని తపింప చేశాము. బుద్ధిని గురించి ఆలోచిస్తే నేడు మానవునికి మించిన అవిశ్వాసకుడు ఎవరూ లేరు. మేము మా బుద్ధిని సరి చేశాము. మీరు కూడా మిమ్మల్ని మీరు దండించుకొని మీ బుద్ధిని సరిచేసుకొనండి. మేము మా మనస్సునూ, బుద్ధినీ తపింప చేశాము. మీ బుద్ధిలో ఇంకా పైశాచికత్వము ఉంది. మీ జీవితంలో ఏదైనా సమస్యలను పరిష్కరించాల్సి వచ్చినపుడు మీ బుద్ధే మిమ్మల్ని మోసం చేస్తుంది. డబ్బునూ, సమయాన్నీ కూడా మేము సమాజం కోసమే ఖర్చు చేశాం. తపింప చేసిన ఈ జీవితం ఒక తపస్వి జీవితం. మంత్రాల్లో, దేవతలలో శక్తి ఉన్నట్లే తపస్వి కూడా అన్ని పనులనూ చేయగలడు. మా అనుష్ఠాన సమయంలో మేము ఎవరితో కూడా తప్పుగా

మాట్లాడలేదు. ఇతరమైన వస్తువులను తినలేదు. జొన్న రొట్టె, మజ్జిగ మాత్రమే ఆహారంగా తీసుకున్నాము.

నా అనుష్ఠానం పూర్తికాగానే ఆర్టిఫిషియల్ సిల్క్ తయారుచేసే ఒక వ్యక్తి వచ్చి మిమ్మల్ని గురువుగా చేసుకున్నాను అన్నాడు. ఒక రూపాయిపావలాను నాకు ఇచ్చాడు. అప్పుడు నాకనిపించింది. నేను బ్రాహ్మడుని కాను. ఒక కూలీని అని. అతను మీరు బ్రాహ్మలు దక్షిణ తీసుకోవాలి అని బలవంతం చేశారు. ఈ సంఘటన జరిగి 35-40 సంవత్సరాలయింది. 1945-46వ సంవత్సరంలో పెద్దమనిషిని తీసుకొని మేము బజారు కెళ్ళాము. అక్కడ చలికాలంలో పరచుకోవడానికి పాత గుడ్డలు దూదితో చేతితో కుట్టిన బొంతలు అమ్ముతున్నారు. అక్కడే వాటిని కొని అవసరమనుకున్న వాళ్ళకు పంచాను. నా కొరకు ఏమీ తీసుకోలేదు. నా వద్ద నున్న వస్తువులనూ, నా ప్రతిభను అందరికి ఎప్పుడూ పంచుతుండేవాడిని. అదే వ్యక్తి కొన్ని రోజుల తర్వాత రెండు వందల

రూపాయలు పంపాడు. దానిని గాయత్రీ తపో భూమిలో మందిరం కట్టడానికి ఉపయోగించాను. నాకు డబ్బు పంపిన మొదటి వ్యక్తి అతను. నా తాపస జీవితాన్ని గురించిన సంఘటనలను తెలిపాను. నేను తలపెట్టిన కార్యాలన్నీ నిరాటంకంగా జరిగాయి.

వాక్ సంయమనాన్ని గురించిన ఒక ప్రయోగం మీకు వినిపిస్తున్నాను. నాకు మౌనంగా ఉండాలని, అనవసరంగా మాట్లాడడం తగ్గించాలనీ ఉండేది. నేను చేసినన్ని ప్రసంగాలు ప్రపంచంలో ఎవరూ చేయలేదేమో. నా ప్రసంగాల వల్ల ప్రజలకు రామకృష్ణ పరమహంస ప్రసంగాల వల్ల జరిగిన విధంగా కాయకల్ప చికిత్స జరిగింది. కాని కొంతమంది తమాషా చూడడానికి వచ్చినట్లు వస్తారు. దాని వల్ల లాభమేమీ ఉండదు. నేను ప్రసంగిస్తున్నప్పుడు వినేవారు ఎటువంటివారని పరీక్షగా చూస్తాను. వారిలో సిద్ధాంతాలను నమ్మేవారూ, ఆదర్శాలను జీవితంలో ధారణ చేసే వారున్నారా అని

చూస్తాను. అటువంటి వారెవరూ నాకు కన్పించలేదు. అటువంటపుడు నా మీద నాకే కోపం వచ్చేది. మరణ మాసన్నమైన వ్యక్తి వద్దకు చాలా మంది వస్తారు. అవీ, ఇవీ అడుగుతుంటారు. జవాబు చెప్పడానికి అతనిలోని శక్తి ఖర్చవుతుంటుంది. అందుకని నేననుకుంటాను కలవడమే మానుకోవాలి. ఎవర్ని కలవకూడదని, నేను మాట్లాడే సామర్థ్యాన్ని ఇతర పనుల్లో ఖర్చు చేస్తాను. అప్పుడు ఎదురుగామాట్లాడే శక్తి తగ్గుతుంది. అప్పుడు పశ్యంతీ, వాణీ, మధ్యమావాణిని ఉపయోగిస్తాను. దీని వలన నేను ఎక్కువ పనులు చేయగల్గుతాను. మౌనంతో చాలా పనులను చేయగల్గుతాము. అలాగే వాతావరణాన్ని కూడా ఉత్తేజ పరచగల్గుతాను. **అరవింద ఘోష్, రమణ మహర్షి ఈ విధమైన ప్రయోగం వల్లనే మొత్తం హిందూ దేశాన్నే ఉత్తేజపరిచారు.**

మాట్లాడడం వల్ల అనవసరంగా శక్తి ఖర్చయి పోతుంది. కనుక నేను మాటలు తగ్గించాలని తలచాను.

భగవంతుని శక్తి చాలా గొప్పదని నేను ప్రయోగం చేశాను. మాట్లాడే సమయాన్ని శక్తిని తగ్గించాను. కారణమేమిటంటే చాలా మంది తమ తమ కథలు చెప్పుకోడానికి వస్తారు. గుంపులు, గుంపులుగా జనం వస్తారు. మా మనస్సు నిలకడగా లేదు, మేము నిలకడగా ధ్యానం చేయలేము అంటుంటారు. అనవసరపు మాటలతో మేము మా సమయాన్ని వృధా చేయతలచుకోలేదు, మాట్లాడనంత మాత్రాన మీరు కోపగించుకోవద్దు. మేము బ్రాహ్మణునిగా ఉంటూ సాధువుగా ముందడుగు వేస్తున్నాము. **ఎవరి మనసైతే కరుణతో నిండి ఉంటుందో అతనే సాధువు.** గడ్డం పెంచుకున్నంత మాత్రాన అతను సాధువు కాడు. కరుణతో నిండిన హృదయం కలవాడే సాధువు. మేము జీవించినంత కాలమూ, సమాజం కొరకు సేవ చేస్తూనే ఉంటాము.

సమస్యలను వ్రాసి ఇవ్వమని అనేక సార్లు చెప్పాను. మీరు ఒక అరగంట సేపు కూడా భగవంతుని ధ్యానించరు

కానీ, నాతో మీ దారిలో నడుస్తామని అంటారు. అనవసరమైన మాటలు అవసరం లేదు. ఎవరెవరు ఎటువంటి వారని తెలుసుకోగలిగిన నేర్పు మావద్ద ఉంది. మీరనేది నాకు తెలుస్తుంది. భగవంతునికి తెలుసు. అందుకనే సమయాన్ని వృధా చేయకుండా వ్రాసి ఇవ్వమని చెప్తాను. ఇక్కడికి మీరు ధ్యానం చేయడానికి గానీ, పూజ చేయడానికి కానీ రారు. వృధాగా తిరగడానికి వస్తారు. మమ్మల్ని తెలివి తక్కువవారు అనుకుంటారు. మీ నరనరాలకూ తెలుసు. అందుకనే నేను మాట్లాడడం మానివేశాను. మా గురువు మాతో పశ్యంతివాణీ లేదా పరావాణితో మాట్లాడుతారు. మీ మాటలను విని మీకు నేను ఒక్కటే చెప్పాను. అనవసరపు మాటలతో మా సమయాన్ని ఎందుకు వృధా చేస్తారు? అవసరమైన మాట మాట్లాడండి.

నేను మౌనాన్ని ధారణ చేయడానికి మరొక కారణం కూడా ఉంది. నేను అందరి దాహాన్నీ తీర్చే చలివేంద్రం

మూసి వేశాననుకోవద్దు. నాకు పిల్లలను ఆడించడం చాలా ఇష్టం. పిల్లల్ని ప్రేమిస్తాను. బాణ సంచా కొనిస్తాను. నేను గుఱ్ఱంలాగా ఉంటూ పిల్లల్ని వీపుమీద కూర్చో బెట్టుకొని త్రిప్పడం నాకు చాలా ఇష్టం.

మీకు సహాయం కావాలన్నా నేను చేస్తాను. మీలో ఇతరుల ఎడల సానుభూతి కలగాలి. మీకు ఉపాసన చేయమనీ, జపము చేయమనీ చెప్పాను. ఆ సమయంలో పశ్యంతీ వాణి ద్వారా మీకు దిశానిర్దేశం చేస్తాను. మీరు ఉపాసనా, జపము చేయకపోతే నా మౌనశక్తిని పంపినపుడు మీకు నష్టం కలుగుతుంది.

నా గురువు వ్యాఖ్యానం చేయడం మానివేశారు. అంతమాత్రాన వారి శక్తి తగ్గిపోలేదు. మేము మాట్లాడడం లేదు. మా గురువే మాట్లాడుతున్నారు. గురువుగారి శక్తే మీతో మాట్లాడిస్తోంది. ప్రజ్ఞాపురాణం మీరు చదివి ఇతరులకు వినిపించినపుడు ఆధ్వని శక్తివంతమైన మీ

గురువుగారిది. అనవసరమైన మాటలలో ఏ శక్తీ ఉండదు. మేము మౌనంగా ఉంటాము. అప్పుడు మాలో పరా పశ్యంత వాణీ యొక్క శక్తి పెరుగుతుంది. మా మాటలు విన్న మీకు భావ సంవేదన కలిగి కళ్ళు చెమ్మగిల్లుతాయి. మీకు ఎక్కువగా సహాయపడతాము. మీ మీద మా ప్రభావం ఏమీ పడలేదనుకుంటున్నారా. ఇది మా మౌన బ్రాహ్మణత్వం, తపస్వియొక్క శక్తి మాలో సాధు ప్రవృత్తి జీవించి ఉంది. మేము సమాజ సేవ చేస్తాము. ఈ రోజుల్లో వ్యక్తి సేవ ఎక్కువైంది. సమాజసేవ నిర్లిప్తమైంది.

నేను స్థూల శరీరం వదిలాక మా సమయమూ, ధనమూ, శ్రమ ఏ విధంగా ఖర్చు చేస్తాం అనుకుంటారా. మా శక్తి సామర్థ్యాలు పిల్లలను ఆడించడంలోనూ, ఆసుపత్రులు తెరిచి రోగుల సేవ చేయడంలో ఖర్చు చేశాము. ఇప్పటి వరకూ మేము సమాజానికి 40 శాతము, దుఃఖితులకు 5 శాతం వెచ్చించాము. ఇప్పుడు

దీనిని ఇంకా పెంచాలను కున్నాము. నేనూ మౌనాన్ని ధారణ చేస్తే మాలోని బ్రాహ్మణుడు మేల్కొంటాడు. మేము ప్రజలకు ఎక్కువ సేవ చేస్తాము. ఇప్పటివరకు మాలో సానుభూతి ఎక్కువగా ఉంది, సేవ తక్కువగా చేశాము. మేము సానుభూతి చూపించాము. అలాగే సానుభూతిని పొందాము. మేము సేవ చేసింది 1 కిలోగ్రాము అవుతే 500 గ్రాముల సానుభూతి ఉంది. అప్పుడు సాధన రీత్యా సంపన్నులము, సమర్థులము. ఇక ముందు జీవాత్మనుపైకి తెచ్చి ఇంకా ఎక్కువ సేవ చేస్తాము. ఇంతకూ మేము మీ కొరకేమైనా చేశామా లేదా అనుకుంటే జాగ్రత్తగా పరిశీలించి చూడండి. మాతో 50 లక్షల మంది కలిసి ఉన్నారు. మేము ప్రజలకు ఏమీ చేయకపోతే ఇంతమంది ఎలా కలుస్తారు. 50 లక్షల మంది మేము సైగ చేస్తే చాలు మా కోసం నిలబడతారు. ఇన్ని శక్తి పీఠాలు ఎలా తయారైనాయి. 50 లక్షల మంది ఇచ్చిన పిడికెడు బియ్యమూ, ఒక గంట సమయదానంతో.

మేము మాలోని బ్రాహ్మణుని జీవింపచేస్తాము. సాధువులు దానశీలురు, మానవుడు దానశీలుడు కావలంటే సాధువు కావాలి. మేము బ్రాహ్మణుని, సాధువును మాలో జీవింపచేస్తాము. బ్రాహ్మణుడు జమ చేస్తాడు, సాధువు ఖర్చుచేస్తాడు. జీవితము యొక్క చివరి క్షణాల్లో మేము బ్రాహ్మణుని, సాధువును కూడా జీవింప చేసి అందరికీ ఒక ఉదాహరణగా నిలుస్తాము.

మన జీవితమంతా భార్యా, బిడ్డల్ని పోషించు కుంటూనే ఉండాలా? మానవుడు తన భవిష్యత్తు కొరకు ఏమీ చేయలేడా? తనకోసమేమో ఎక్కువగా ఖర్చు పెట్టుకుంటున్నాడు. సమాజానికి చాలా కొద్దిగా ఇస్తున్నాడు. మా గురువు దుఃఖితులకూ, సమాజానికీ సేవ చేసి మొత్తం ప్రపంచాన్నే కదిలించారు. దుఃఖితులను చూచినపుడు నేను నిజంగా ఏడుస్తాను. వారికి సహాయం చేయకుండా ఉండాలంటే నా మనస్సు ఒప్పుకోదు. మానవుని పైకి తేవాలి ఉన్నతుని చేయాలన్న సంకల్పం

కూడా ఉంది. అలా చేస్తే చాలా సంతోషంగా ఉంటుంది. ఇక్కడ కూర్చున్న మీ అందర్నీ ఫుట్‌బాల్‌లాగా పైకి లేప కలిగినపుడు ప్రతి ఒకడూ ఒక హనుమంతుడూ, ఒక ఋషీ, ఒక వివేకానందుడు ఔతారు. మానసికంగా మీరు తగిలించుకున్న సంకెళ్ళు వేయి మణువులంత బరువున్నాయి. అటువంటపుడు మిమ్మల్ని ఎలా ఎత్తగలను. మీ సంకెళ్ళను నేనే కత్తిరిస్తాను. నా తర్వాత నేను పిల్లలకి భోజనం పెడుతూ, నర్సింగ్‌హోం నడిపిస్తూ రోగులకు సేవ చేయగలిగిన వారిని ఎక్కడ నుండి తెస్తాను. ఈ ఆసుపత్రి బంద్ ఐతే ఆపరేషన్ ఎవరు చేస్తారు. మానవునిపైకి లేపలేకపోతే నా సంకల్పం ఏ విధంగా పూర్తవుతుంది.

ఈ పని చేయడానికి నేను సమయాన్ని వెచ్చించాలి. మీరు కేవలం మీ కోరికలు తీరడానికి దేవి దేవతల పూజల వెనకబడ్డారు. నాకే రోజైనా కోపమొచ్చిందంటే ఈ పూజలను ఆపుచేస్తాను. పూజల వల్ల ఆజ్ఞాచక్రం

జాగృతమౌతుంది. మాలలు త్రిప్పడమే పూజ అని దేవతలను పట్టుకోవడమే పూజ అనుకుంటే, పూజ వల్లనే అన్నీ లభ్యమౌతాయంటే అది అజ్ఞానమే. అజ్ఞానులూ, భ్రమలో ఉన్నవారూ దేవతలను లొంగదీసుకోవడానికే పూజ అంటారు. అలా అనుకుంటే అది చాలా తుచ్ఛమైంది. అగరుబత్తీలు వెలిగించడం అక్షింతలు వెయ్యడమూ, చక్కెర గుళికెలు నైవేద్యం పెట్టడంతోనే మన కోరికలు సిద్ధించవు. ఆధ్యాత్మికత చౌకయింది కాదు. అది మీరు బాగా తెలుసుకోవాలి.

ప్రతి రోజూ ఉత్తరాలు వస్తాయి. అన్ని శాఖల్లోనూ పోట్లాటలే. ఈ మేనేజరును తీసివేయండి, నన్ను మేనేజర్‌ను చెయ్యండి. మేము శాఖలనూ, శక్తి పీఠాల్నీ స్థాపించడం అహంకారాల్ని పెంచడం కోసం కాదు. వాటిని పాడు చేయడానికి మేము ట్రస్టీలను పెట్టలేదు. స్వార్థపరులను యజమానులుగానూ, ట్రస్టీలుగానూ చేసి మేము చాలా తప్పు చేశాము. పంచాయతీ సమితులలో

ఏ విధంగానైతే పోట్లాటలు జరుగుతున్నాయో అలాగే శక్తి పీఠాల్లో కూడా ఉన్నాయి. మీరు అహంకారులు కావాలని, ఒకరి పదువుల్ని ఒకరు లాక్కోడానికి చూస్తారనీ అనుకోలేదు. శక్తి పీఠాలను, పూజలనూ అందర్నీ సంఘటిత పరచడం కోసం ప్రారంభించాము. మీరు నాస్తికులైనా పరవాలేదు. అన్యాయాన్ని ప్రోత్సహించే పూజలు మానివేయండి. శక్తి పీఠాలు స్థాపించడం కూడా మానివేయండి.

ఆధ్యాత్మికత యొక్క మూల సిద్ధాంతాల్ని తెలుసుకోండి. పూజలకు ప్రాముఖ్యం ఇవ్వక్కర్లేదు. గురువుగారు మేము ఇరవై నాలుగు లక్షల జపం చేశాం అని చెప్పవద్దు. 24 లక్షల జపము చేసిన వారి పేర్లు చెప్తాను. కానీ వారిలో ఏవిధమైన సారమూ లేదు. వట్టిగా జపం చేయడం కాదు. మీలో బ్రాహ్మణ శక్తినీ, సాధు శక్తినీ మేల్కొవాలని కోరుతున్నాము. మీరు రాముని స్మరిస్తారో లేదో ఒక మాల మొదలుకొని 81 మాలల

వరకూ జపం చేసినా సరే ముఖ్యవిషయం మీలో బ్రాహ్మణత్వం మేల్కొనాలి. హనుమాన్ చాలీసా చదివే వారు ఎంతమందికి మేలు చేశారు. బ్రాహ్మణులూ, సాధువుల వల్లనే మేలు జరిగింది. బ్రాహ్మణుల వాక్కుల్లో, సాధువుల తపస్సులో బలముంది. బ్రాహ్మణత్వములోని మహాత్మ్యాన్ని పెంపొందించింది. ఆధ్యాత్మికతో వీరివల్లనే స్థిరపడి ఉంది.

మీ దగ్గర బ్యాంకులో డబ్బు లేకపోతే చెక్కు ద్వారా డబ్బు ఎలా తీసుకుంటారు? బ్యాంకులో ముందు కొంత డబ్బు జమ చేయండి. వట్టిగా పూజ చేస్తే లాభమేమిటి? **అన్నిటికంటే గొప్ప సేవ సమాజ సేవ. మేము లక్షల మంది ప్రజలకే కాదు మొత్తం ప్రపంచానికే సేవ చేశాము. మా బుద్ధినీ, ధనాన్ని, అనుష్ఠానాన్నీ, వర్చస్సునూ సమాజ సేవకే వినియోగించాము.** ఇళ్ళు కట్టే వాళ్ళనూ పొలం దున్నే వాళ్ళనూ చూశాము. అది సేవకాదు.

మా గురువూ, మేమూ ఒంటరిగానే నడిచాము. మీరూ ఒంటరిగానే నడవండి. మాకు మాట్లాడడం రాదు, మాకు వ్యాఖ్యానం వ్రాసి ఇవ్వండి అని అడుగుతారు. ప్రవచనాలు నేర్చుకున్నంత మాత్రాన ఏమి వస్తుంది. మా మాటల్ని వినండి. మీరు ఒక పోస్ట్‌మేన్ లాగా పని చేయండి. మీకు మాట్లాడడం నేర్పిస్తాము. మీరేదైనా త్యాగం చేసి చెప్పండి. జవహర్‌లాల్ నెహ్రూ, శాస్త్రీజీలకు గాంధీజి ఖాదీ అమ్మమని చెప్పారు. వారు ఇంటింటికీ వెళ్ళి ఖద్దరు అమ్మారు. తోపుడు బండిలో ఇంటింటికీ తీసుకెళ్ళి ప్రజలతో ఖాకీ కట్టుకోవాలని చెప్పారు. వారు ఖద్దరు అమ్మారా? అవును నిజంగానే వారు ఖద్దరు అమ్మారు.

బట్టల్ని పిండినట్లుగా మీ శరీరాల్లోని మాలిన్యాన్ని కూడా పిండి వేయాలి. ఎల్లప్పుడూ నా భార్య, నా పిల్లలూ అనే ధ్యానలోనే ఉంటే భగవంతుడికీ, సమాజానికీ ఏమి చేయగల్గుతారు? లేదండి గురువుగారూ, మేము

హనుమాన్ చాలీసా చదువుతున్నాము, గాయత్రి చాలిసా చదువుతున్నాము అంటారు. మీరంతా స్వార్థపరులు. మీ బుద్ధి పాడైపోయింది. మీకు అహంకారము ఎక్కువైంది. నేను మీకు చాలా సార్లు మీరు బ్రాహ్మణులు కావాలని చెప్పాను. మీరేమో మేము చందాలు వసూలు చేశాము. దీన్ని ఏమి చేయాలి అని అడుగుతారు. అదంతాకాదు. ముందు మీరు బ్రాహ్మణులుగా తయారు అవడానికి నేర్చుకోండి. మీలోని తుచ్ఛమైన వాటిని తీసివేయండి. మీ యోగ్యతను పెంచుకోండి.

ఋషులు తమ రక్తాన్ని ఒక కడవలో నింపారు. దానిలో సీతాదేవి జన్మించింది. మీరు కూడా సంస్కృతి అనే సీత కోసం అన్వేషించండి. సమాజం కొరకూ, సంస్కృతి కొరకూ, మీ సమయాన్ని, మీ ధనాన్ని, మీ రక్తాన్నీ సమర్పించండి. మీరు ఆడంబరాల్ని ప్రదర్శిస్తున్నారు. మిమ్మల్ని మీరు శుభ్ర పరచుకొని చూడండి. మీరు ఎలా తయారవుతారో తర్వాత మీరు

మా భావాలనూ, మా ఉత్తేజాన్నీ ప్రజల వద్దకు తీసుకెళ్ళాలి. మేము రచయితలము కాము. కానీ మేము వ్రాసిన మాటల్లో ఉత్తేజం పుడుతుంది. మా ఆలోచనలూ, భావితరాల్లో విప్లవజ్వాల పుట్టిస్తుంది. ఇప్పుడు ప్రజలంతా దాహంతో ఉన్నారు. మేము దాహంతోనే ఉన్నాము. మా కలములోనుండి పుట్టే భావనలనూ, ఆలోచనలనూ, సంవేదనలనూ, మా మస్తిష్కం నుండి పుట్టే ఈ ఉత్తేజాన్ని ఇంటింటా ప్రచారం చేయండి. మీరు కూడా ఒక లాల్‌బహదూర్ శాస్త్రి, ఒక జవహర్‌లాల్ నెహ్రూ, ఒక సర్‌దార్ పటేలూ కావాలి. గాంధీజీ ఆదేశాల ప్రకారం ఖద్దరు బట్టలను అమ్మినట్లుగా మీరు మా ఆశయాలను అందరి వద్దకూ చేర్చండి.

క్రిస్టియన్ స్త్రీలు ఇంటింటికీ వెళ్ళి మా పుస్తకాల ఖరీదు ఒక పైసా మాత్రమే. వాటిని తప్పక కొనండి, మీకు నచ్చకపోతే వాపస్ తీసుకుంటాం అని చెప్తారు. మీకు కూడా మా యొక్క ఏక సూత్రీయ కార్యక్రమ బాధ్యత

నప్పగిస్తున్నాను. మీరు వెళ్ళి బాధ్యతగా పని చేయండి. మీ ఖర్చు 1000 రూపాయలైతే దానిని తగ్గించండి. మిగిలిన ధనాన్ని జ్ఞాన యజ్ఞానికి ఖర్చు చేయండి. మా వెలుగును ప్రసరింప చేయండి. వాతావరణాన్ని ఉత్తేజ పరచండి. అజ్ఞానాన్ని భస్మం చేయండి. జ్ఞాన వ్యాప్తి కోసం పైసలు ఖర్చు చేయండి. మా వద్ద డబ్బులెక్కడ ఉన్నాయి. భార్యా బిడ్డల్ని అమ్మేయాలా అంటారు. మీరేమీ పేదవారు కాదు, పిసినిగొట్టులు మాత్రమే.

మాలో ఎంతో ఆక్రోశం ఉంది. మానవునిలో విశ్వాసమూ, వ్యక్తిత్వమూ పూర్తిగా నశించి పోయాయి. శక్తి పీఠాలు, ప్రజ్ఞా పీఠాలూ ఎక్కువవతున్నాయి. అలాగే అహంకారము కూడా పెరిగిపోయింది. తమలో తాము పోట్లాడుకోవడం ఎక్కువైంది. నా కోరిక ఏమిటంటే 15 లేదా 20 వేలలో రెల్లుతో తయారు చేసే శక్తి పీఠాలు, ప్రజ్ఞాపీఠాలను నెలకొల్పితే ఈ రాగద్వేషాలూ, అహంకారాలూ పెరగవని, మీకు నా అభ్యర్థన ఏమిటంటే

మా ఉత్తేజాన్ని, ఉద్రేకాన్ని అందరికీ తెలియచెప్పండి. ఇది మీకు ఉద్యోగం కాదు. మీరు సేవ చేయాలి. మీరు మా సాహిత్యాన్ని చదవండి అందరితో చదివించండి. ఇది మా కోరిక. మేము రెండే రెండు మాటలు మీకు చెప్తున్నాము. మొదటిది మా ఉత్తేజాన్ని, ఉద్రేకాన్ని ఇంటింటా ప్రచారం చేయండి. రెండవది మీలో బ్రాహ్మణుని, సాధువునూ జీవింప చేయండి. దీనితో మేము అందరి దాహాన్ని తీర్చగలుగుతాము. రోగులకు సేవ చేస్తాము. చనిపోయిన మన సంస్కృతిని మరల బ్రతికిస్తాము. మీరు "మాలలు జపము చేస్తున్నందుకు ధన్యవాదాలు. **జపమాలలో ఏ విధమైన గారడీ లేదు. కోరికలనే మాలను, ఆజ్ఞాచక్రాన్ని జాగృతం చేసే మాలనూ నీటిలో వదిలెయ్యండి.**

ఐతే మమ్మల్ని ఏమీ చేయమంటారు అని మీరు అడుగుతారు. మీలోని బ్రాహ్మణత్వాన్ని జాగృతం చేయండి మీలోని సాధువును మేల్కొల్పతండి. దీనితో మన నావను

మనమే నడుపుకుంటూ తీరాన్ని చేరతాము. మా తపస్సులో ఏదైనా లోపం ఉన్నదేమో అందుకనే బ్రాహ్మణుడు, సాధువూ మాకు దొరకలేదు. మీ వద్ద డబ్బు లేకపోవచ్చు కానీ మీ భావనలనూ, శ్రద్ధనూ సమాజానికి పంచవచ్చు. సాధువు దానశీలి, సాధువు ఉదార స్వభావుడూ. అదే విధంగా మిమ్మల్ని మీరు పరిచయం చేసుకోండి.

నాకు ఒకటే కోరిక ఉంది. నా శేష జీవితంలో బ్రాహ్మణుడు, సాధువు చేసే పనులన్నింటినీ చాలా ఎక్కువగా చేయాలని ప్రజలకు మధ్యమావాణీతో అదే విధంగా పరావాణీతో అధికంగా సేవ చేయాలి. మీతో ఒక మాట చెప్తున్నాను. మీరు పొదుపు చేయండి. మీ శ్రమ, సమయమూ, ధనము భావన సమాజానికి సంస్కృతికీ అవసరమున్నాయి. కనుక వాటిని ఉపయోగించండి. విలాసాలకు ఏ విధంగానూ ఖర్చు చేయవద్దు. మీలో బ్రాహ్మణత్వమూ, సాధుత్వమూ ఉన్న

ఎడల వాటిని అందరికీ పంచండి. మనో కామనల కోసం చేసే ఉపాసనా, సాధనలనూ పూజలనూ తగ్గించండి.

సాధనలని దేన్ని అంటారు? మీరు హనుమంతుడుకి, సంతోషీమాతకు పూజ చేస్తారు. మీరు సమర్పణ చేయడం నేర్చుకోండి ఇదే నేను మీకు చెప్పదలచింది.

ప్రతి ఒక్కరిలో బ్రాహ్మణత్వాన్నీ, సాధుత్వాన్ని జీవింపచేయాలనేది మా గురువుగారి కోరిక. అదే నేనూ కోరుకుంటున్నాను. మీలో శక్తీ, బ్రహ్మణుడూ, సాధువూ ఉన్నట్లయితే వారిని జీవింప చేయండి. ఈ మాటలను చెపుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

మిత్రులారా! గురువుగారు మనకు ఎప్పుడూ శక్తినీ ఇస్తున్నారు. ఇక మీదట కూడా ఇస్తారు. షరతు ఏమిటంటే మీరు బ్రాహ్మణ ప్రవృత్తినీ, సాధు ప్రవృత్తినీ జీవింప చేయండి. మీరువెళ్ళి మీ మీ పనులు చేసుకోండి.

మన త్యాగాన్నీ, భావననూ, సాహసోపేతంగా మనము చేసిన పనులను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. జీవితము చాలా వైభవోపేతమైంది. ఈ నిజాన్ని తెలుసుకోవాలి.

మీరు తెలుసుకోవలిసింది. ఏమిటంటే భగవంతుడు మనకు గర్వించదగ్గ జీవితాన్ని ప్రసాదించాడు. అలాగే మీరు చేస్తున్న పనులు కూడా ఎంతో గర్వకారణమై ఉన్నాయి. ఇందులో కోట్ల కొలది ప్రజల అదృష్టం ఇమిడి ఉంది. మీకు తెలియకపోవచ్చు, **కానీ నేను స్పష్టంగా చూస్తున్నాను. ఒక చరిత్ర సృష్టింపబడుతోంది. గాంధీజీ ఉద్యమాల తర్వాత ప్రపంచంలో ఒక విశిష్ట కార్యక్రమం గురించి చర్చ జరుగుతోంది. అంటే అది శాంతికుంజ్ యుగ నిర్మాణ యోజనా కార్యక్రమమే. ఇంతటి గొప్ప మహాత్యపూర్ణమైన కార్యక్రమము ఇది వరకూ జరగలేదు**

ఇక ముందు జరగదు. మీరు నమ్మినా, నమ్మకపోయినా ఈ యుగ నిర్మాణ కార్యక్రమము సంపూర్ణంగా సఫల మౌతుందని నాకు ప్రగాఢ విశ్వాసముంది. నేను భగవంతుని దగ్గర కూర్చున్నపుడు నాకు విశ్వాసం కలిగింది.

ఈ యోజన సఫలం కాదేమోనన్న భావనే మీలో రానివ్వకండి. సఫలం కాకపోతే మేము ఎక్కడెక్కడ తిరగాలి అని కూడా ఆలోచన రానివ్వకండి. చరిత్రపుటల్లో ఇది వరకెప్పుడూ వ్రాయబడని విధంగా మన మిషన్ కార్యక్రమాలు సఫలమౌతాయి.

- పరమపూజ్య గురుదేవులు

భావ సంవేదనలను వికసింపచేసుకోవడమే సాధన

ప్రియమైన బిడ్డలారా!

నేను మీ వద్దకు వచ్చిన ఉద్దేశ్యం ఏమిటంటే ఈ సమాజానికి సరైనటువంటి వ్యక్తిని అప్పచెప్పాలని, మంచి వ్యక్తి ఉంటే సమాజములో నూతనత్వం వస్తుంది. సమాజానికంతా కాయకల్ప చికిత్స జరుగుతుంది. గాంధీజీ దగ్గరా, బుద్ధుని దగ్గరా 50 మంది ఉండేవారు. వారు చేయగలిగిన సామర్థ్యము కలవారు. కనుక యుగ పరివర్తన చేయగలిగారు. వివేకానందుని వద్ద నివేదితా, మరి కొందరు సమర్థులైన వారు ఉండేవారు. ఇప్పుడెక్కడ చూచినా జంతు స్వభావమున్న వారే ఉన్నారు. పని చేయగలిగిన వారున్నట్లయితే ఇప్పటికే సమాజం మారి ఉండేది. ఇక్కడికి వచ్చిన మీరందరూ పనిలో సామర్థ్యం కలవారుకావాలి. మేము మా జీవితమంతా మానవత్వాన్ని

ప్రేమించాము. బ్రాహ్మణ స్వరూపాన్ని మాలో చూపించాము. ఫలితంగా అనేకమంది మాతో కలిశారు. సరైన వారుగా మాతో కలవాలనుకున్నచో లోక సేవకులుగా మిమ్మల్ని మీరు తయారు చేసుకోండి. సమాజానికి కూడా ఏదైనా చేయాలన్న సంకల్పం తీసుకోండి.

ఇక్కడ శాంతికుంజ్‌లో క్రొత్తగా 500 మంది కార్యకర్తలు, మనుషుల అవసరం ఉంది. మంచి మనుషుల కోసం భూమి, ఆకాశం కూడా దప్పిగొని ఉన్నాయి. ఇది పూర్తి అయితే మా స్వప్నం పూర్తవుతుంది. ఇక్కడ ఉండడానికీ, తినడానికీ మేము అన్ని ఏర్పాట్లు చేశాము. ఇక్కడికి వచ్చే ప్రతి వ్యక్తీ ఆధ్యాత్మికలో, సమాజ సేవలో నిష్ణాతుడవ్వాలి. అదే మా ఉద్దేశ్యం. నా ఒక్కడివల్ల ఈ పనులు నేరవేరవు. మీ సహయోగం కావాలి. దీని కొరకు మీరు వ్యక్తిత్వ సాధన చేయాలి. నిష్కాములుగా మిమ్మల్ని మీరు సమర్పణ గావించుకొనండి.

గాంధీజీ తన వద్ద ఉన్న వారందరిలో వ్యక్తిత్వాన్ని కలుగచేశారు. **గాంధీజీతో పూర్తిగా కలసిపోయిన వారు ధన్యులైనారు. శ్రేయ, సౌభాగ్యాలకు అధికారులయ్యారు.** మీరు కూడా మన కార్యక్రమాలను సరిగా అర్థం చేసుకొని మాతో కలిస్తే అందరిలో వ్యక్తిత్వము వికసిస్తుంది. అన్ని సరిపోతాయి. ఈ రోజుకు 63 సంవత్సరాల క్రితము వసంత పర్వదినాన మేము మా భగవంతుని వద్ద దీక్ష తీసుకున్నాము. వారు ఇలా అన్నారు. ఇక నేను ఉండను మీరు ఉంటారు. మీ కోరిక ప్రబలమైంది. నా కోరిక ప్రాముఖ్యం లేనిది. మమ్ము మేము భగవంతునికి సమర్పించుకున్నాము. లెక్కకు మించిన లాభాలను పొందాము. మా మార్గదర్శకులు మా జీవితాన్ని ఉన్నతం చేశారు. మీరు కూడా మనస్ఫూర్తిగా ఆత్మ సమర్పణ చేసుకుంటే మీ జీవితం కూడా ఉన్నతమౌతుంది. భావావేశంతో ఇల్లు వదలి వచ్చినా, మీలో దుఃఖాలు, క్లేశాలు ఉన్నా, అన్నీ సర్దుకు పోతాయి. మమ్మల్ని మేము

సమర్పించుకున్నాము. అలాగే మా మార్గదర్శక శక్తి కూడా మాకు స్వయంగా సమర్పించుకున్నారు. మాలో శాంతిని నింపండి. మాటల్లో, వ్రాతల్లో, వ్యక్తిత్వంలో దైనందిన ఆచరణలో కూడా, మీ అందరిలో కూడా ఈ విధమైన కాంతి వస్తుంది. భగవంతునికి ఎవరి ఎడలా పక్షపాతము ఉండదు. మేము పొందినవన్నింటినీ మీరూ పొందుతారు. ఒక్కటే షరతు 'అహం'ను విసర్జించాలి అంటే గర్వాన్ని విసర్జించాలి. సమర్పణ చేసుకోవాలి. అహం ఉన్నంత వరకూ మానవ జీవితం విలువ 2 పైసలు మాత్రమే. అంటే అతనికి ఏమాత్రము విలువ ఉండదు. **అహంను వదలుకున్నవాడు ఎంతో విలువైన వాడవుతాడు.** అహం కారణంగా పైవిధమైన సిద్ధాంతాలుగానీ, సేవగానీ, ఆదర్శాలు కానీ ఉండవు. లోకసేవ చేయాలని వచ్చినా స్వతంత్రుడిగా ఉంటూ విచిత్రంగా తయారవుతాడు. ఏసుక్రీస్తును గురించి చెప్తాను. క్రీస్తు శిష్యుడొకడు నేను కూడా మీ లాగా మహాత్ముడిగా ఉండాలనుకుంటున్నాను,

ఏమి చేయాలి అని అడిగాడు. క్రీస్తు ఇలా జవాబిచ్చారు. నేను జీవితమంతా గడ్డిపరకలాగా ఉన్నాను. వినమ్రుడిగా ఉన్నాను. కరిగి పోయాను. అందుకే ఇంత పెద్ద వృక్షం లాగా ఎదిగాను. నా సంకల్పం నెరవేరి పెద్దవాడి నయ్యాను. మీరూ గడ్డిపోచలాగా చిన్నగా ఉండండి. వినమ్రులుగా ఉండి మంచి ఆదర్శాలతో ఉండండి. తర్వాత వృక్షం లాగా పెరగండి. సెయింట్ పాల్ కూడా మంచి క్రైస్తవుడయ్యాడు. వారి తరహాలో ఉండిన మహా పురుషులు కూడా వినమ్రత, సేవాభావన, అహంకారము లేకుండుట మొదలైన గుణాల వల్ల మహాపురుషులైనారు.

వ్యక్తి మహాపురుషుడడానికి గీటురాయి అతని మాట. వ్యాఖ్యానించే కళ వేరు, స్టేజి మీద అందరం గొప్పవారిగానే కనపడుతారు. ప్రత్యక్షంగా వారిని కలిసినపుడు ఆ వ్యక్తిలో ఏమీ పసలేదని తెలుస్తుంది. వాక్కువల్లనే వ్యక్తి గొప్పతనం తెలుస్తుంది. వ్యక్తిత్వం వృద్ధి

చెందాలంటే మాటలలో వినయము ఉండాలి. ఉల్లిపాయలు తినేవాడు, సారాయి తాగేవాడి నోటినుండి దుర్గంధము వస్తుంది. పయోరియా వ్యాధి ఉన్న చిగుళ్ళ వల్ల దుర్గంధం వస్తుంది. ఇలాగే కఠోరమైన వాక్కుల వల్ల కుసంస్కారులని తెలుస్తుంది. అహంకారాన్ని వదిలేసి ఇతరులను గౌరవించు. నీలో పరివర్తన కలుగుతుంది. వినయముతో కూడిన వాక్కు అంటే ముఖస్తుతి కూడదు. తియ్యని ముఖస్తుతి మాటల వల్ల ఏ విధమైన ప్రయోజనమూ ఉండదు. వినమ్రత, ముఖస్తుతి ఇవి రెండూ వేర్వేరైనవి. ఇతరుల మంచితనాన్ని గుర్తించి తియ్యటి మాటలు మాట్లాడడం ఒక సద్గుణము. అది మనిషిని ఆకర్షించి స్వంతవాడిగా చేస్తుంది. ఈ విధమైన సద్గుణము రావాలంటే ముందు నీలోని అహంకారాన్ని పూర్తిగా కరిగించెయ్యి. సమర్పణ అంటే నీలోని కోరికలను, గొప్పతనాన్నీ, స్వాభిమానాన్ని పూర్తిగా వదిలెయ్యి, మంచి ఫలితాల్ని పొందగలవు. ఒక స్వయం

సేవకుడిగా నిన్ను నీవు తయారుచేసుకో. స్వయం సేవకుడు ఎంత గొప్పవాడో అంతటి వినయశీలుడు, మహాత్ముడు కావడానికి బీజము అందులో ఉంది. మీ అందరిలో ఆ వినమ్రత ఉంది. అహంకారము వదిలి పోగానే నీలో సమర్పణ భావమొచ్చిందని తెలుస్తుంది. మీ అంతరంగాన్ని ఈ విధంగా పరీక్షించుకోండి. ఈ శ్రావణ పర్వదినాన ఈ విధమైన అంతరంగ పరిశోధన సలుపుకోండి.

మాకున్న ఇంకొక గొప్ప కోరిక ఏమిటంటే మేము సహస్ర భుజాలు, సహస్ర శీర్షములూ గల పురుషుడిగా కావాలనుకుంటున్నాము. మీరందరూ నాకు భుజాలు, నా అవయవాలు. ఇది నా మనస్సులోని మాట. గురు శిష్యులు తమ తమ మనస్సులోని మాటలను చెప్పుకొని మనస్సును తేలిక చేసుకుంటారు. నా మనస్సులోని మాటను మీకు చెప్పాను. మీరు మాకు ఏ విధంగా సహాయపడుతారు అన్నది మీ మీద ఆధారపడి ఉంది.

భార్యా భర్తలలాగా, గురుశిష్యులులాగా ఆత్మలతో కలిసి ఒకటిగా తయారవుతారు. సమర్పణ అంటే ఇద్దరు కాదు. **ఇద్దరూ కలసి ఒక్కరవ్వాలి. మీరు కూడా మీ అస్తిత్వాన్ని మాతో కలపండి. క్షుద్రములైన మహత్వా కాంక్షలను మా అనంత ఆధ్యాత్మిక మహత్వాకాంక్షలలో విలీనం చెయ్యండి. అహంకారముతో జీవించువాడు వేశ్యతో సమానము. అహంకారము లేనివాడు పవిత్రుడు.** మీలో ఎంతమంది మాకు భుజాలుగా, కళ్ళుగా, మస్తిష్కాలుగా తయారవ్వడానికి సిద్ధపడి మీలోని అహంకారాన్ని నశింప చేసుకుంటారో చూడాలి. **స్వాభిమాన ముండాలి కానీ అహంకారముండకూడదు. నిరంహంకారులని తెలుసు కోవడానికి గుర్తు వారి స్వరంలో మృదుత్వముండాలి.**

ఈ స్వరము వ్యక్తిత్వము యొక్క ఆయుధము. ఎదుటివాడి మీద దాడి చేయాలంటే కత్తిగానీ, పిడికిలిగానీ అవసరం లేదు. **ధైర్యము అవసరము. ధైర్యము లేనివాడికి చేతిలో కత్తి ఉన్నా లాభం లేదు.** మీ మాట సరియైనదైతే

మీ వ్యక్తిత్వము ప్రాణవంతమై మాట్లాడగల్గుతారు. ఇతరులను మీ వారిగా చేసుకుంటారు. వినయమూ, ఇతరుల ఎడల గౌరవమూ, మాటలో మృదుత్వమూ, ఇవన్నీ మంచి వ్యక్తిత్వానికి ఆయుధాలు. వీటన్నిటినీ సరియైన రీతిలో ఉపయోగిస్తే మీ వ్యక్తిత్వం ఎంతో ఉన్నత మౌతుంది. మీరే కుమ్మరివాడు కావాలి. కుండలు తయారు చేసే చక్రమూ మీరే కావాలి. మేము బంగారమూ, వెండి ముడి సరుకును తీసుకొచ్చి పెట్టాము. వాటిని కరిగించి నాణాలు చేయడం మీ వంతు. నాణాలు చేసే మూస సరిగ్గా ఉంటే నాణాలు సరిగ్గా తయారవుతాయి. పార్టీలు చాలా ఉన్నాయి. పని చేసే కార్యకర్తలు లేరు.

చాలా మంది వద్ద కఠినమైన పనులు చాలా ఉన్నాయి. అంకిత భావముతో పనిచేసే కార్యకర్తలు లేరు. మేము ఒక మూసను వదలిపెట్టి వెళ్తాము. దానిని సరైన రీతిలో అచ్చులు తయారు చేయడమే కష్టమైన పని. ముడి

సరుకు ఎక్కడైనా దొరుకుతుంది. కానీ సరైన అచ్చు దొరకడమే కష్టం. శ్రేష్ఠమైన కార్యకర్త సరైన అచ్చుగా తయారవగలడు. మీ గురువులాగా మీరు కూడా ఒక శ్రేష్ఠమైన అచ్చులు తయారు చేసే మూస కావాలి.

నాకింకా రెండు కోరికలున్నాయి. వాటిని మీ నుండి కోరుతున్నాను. ఒకటి శ్రమను గౌరవించడం. భౌతిక జగత్తులో శ్రమ దేవత. ముత్యాలూ, రత్నాలూ శ్రమ చేతనే లభ్యమౌతున్నాయి. రెండవది సేవా భావనను వృద్ధి చేయడానికి సహకారము. అందర్నీ ఒక చోట చేర్చగలిగే శక్తి సహకారానికి కంటే ముందు చేయవలసిన పని.

మన దేశము యొక్క దౌర్భాగ్యమేమిటంటే శ్రమ యొక్క గొప్పతనం మనకు తెలియడం లేదు. శ్రమ యొక్క ప్రయోజనము చాలా గొప్పది. దానిని మనము లెక్కపెట్టలేదు. మా జీవితము నిరంతర శ్రమ యొక్క పరిణామమే. ఇరవై గంటలు ఎంతో తన్మయత్వముతో

శ్రమ పడ్డాము. మీరు కూడా శ్రమను ఉపేక్షించవద్దు. **యజమాని 12 గంటలు పని చేస్తాడు. నౌకరు 8 గంటలూ, దొంగ నాలుగు గంటలూ పని చేస్తారు. ఈ ముగ్గురిలో మీరు ఎవరిగా కావాలను కుంటున్నారు. మాటలతోపాటు కఠినమైన పరిశ్రమ చేయాలి. మీ యోగ్యతను పెంచుకొని ప్రగతి పథంలో నడవండి.**

రెండవది సహకారము. దీనినే పుణ్యపరమార్థమనీ, సేవ అనీ, ఉదారతా అని అంటారు. మనసారా అందర్నీ కలవండి, అందరితో కలసి మెలసి ఉండండి. **సుఖ, దుఃఖాలను అందరితో పంచుకొనండి. సరియైన అర్థంలో చెప్పాలంటే ఇదే బ్రాహ్మణత్వము, బ్రాహ్మణత్వ సాధన.** ఇంకా మీరు సాధువులు కాలేదు. మొదట బ్రాహ్మణత్వాన్ని గురించి అవగాహన చేసుకోండి. బ్రాహ్మణునిగా తయారవండి. నెమ్మది నెమ్మదిగా మీరు సాధువులవుతారు. **పసుపు రంగు బట్టలు వేసుకోకపోయినా పరవాలేదు.**

మనస్సులో పసుపురంగు నింపుకొనండి. పవిత్రతను పెంపొందించండి. సేవా బుద్ధినీ, ఇతరుల బాధలు చూచి ఆవేదన చెందడమూ ఇటువంటి గుణాలను వికసింపచేసు కోవడమే సాధుత్వాన్ని మేల్కొల్పడం. ఈ సంవత్సరంలో శ్రావణ పర్వదినాన మీ నుండి ఆశించదగినవి ఉన్నాయి. వీటన్నిటినీ తప్పక నెరవేరుస్తారని ఆశిస్తున్నాము. ఇది నా ఆత్మ నుండి వెలువడిన మాట. మీతో మంచి పనులను చేయించాలని, చరిత్ర పుటల్లో మిమ్మల్ని అమరులుగా చూడాలన్నది మా ఆశ. మా ఆశలను మీ జీవితంలో ఎంతవరకూ నిలుపుతారో చూడాలి.

❊ ❊ ❊

- కర్తవ్యపాలనలో ఉన్న ఆనందం మరిదేనిలోను ఉండదు.
- మనల్ని మనం సంస్కరించుకోవటమే అన్నింటికంటే ఉత్తమమైన సేవ.
- మనిషికి అసలు ఆస్తి డబ్బు కాదు - మంచి ఆలోచనలు.
- పరాజయం ఎరుగని ఆయుధం ప్రేమ.
- ఆధ్యాత్మికతకు చిహ్నాలు ఆలోచనలో నిర్మలత, మాటలో స్పష్టత, చేతలో సహృదయత.
- ప్రేమ, సహకారంతో పొంగిపొరలే కుటుంబం ఈ భూలోకంలో స్వర్గమే.
- సోమరితనం కన్న దారుణమైన అతి సన్నిహితమైన శత్రువు మరొకటి లేదు.
- నీటివల్ల శరీరం, సత్యం వల్ల మనస్సు, జ్ఞానం వల్ల బుద్ధి, సాధన వల్ల ఆత్మ బలం పొందుతాయి.

మా హృదయపూర్వక అభ్యర్థన

ఈ చిన్న పుస్తకం ఆధ్యాత్మిక భావాల పూలమాల. జన్మదినం, వివాహం వంటి శుభ సందర్భాలలో, దసరా, దీపావళి, సంక్రాంతి వంటి పండుగలలో మీ బంధు మిత్రులకు ఈ పుస్తకాన్ని బహుమతిగా ఇవ్వండి. ఈ మహత్తర భావాలను ఇంటింటికి అందించండి.

ఖరీదైన ఇతర బహుమతులకన్న ఈ చిరుకానుక మరింత విలువైనదనీ, మరింత ప్రేరణ ఇస్తుందనీ మీరు గుర్తిస్తారు.

హార్దిక శుభాకాంక్షలతో...